


ఆషాడమాసంలో
గోరింటాకు పండగ

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -110 బుధవారం 9 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

# సకాలంలో యూరియా సరఫరా చేయండి

## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

పలువురు కేంద్రమంత్రులతో భేటీ

సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి

జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన





**న్యూఢిల్లీ,జూలై8(జర్నలిస్ట్ వార్త):** న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. మిగతాది 2లో...

# ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు

బ్రెజిల్‌లో ప్రధాని మోదీ - పాక్, చైనాలకు పరోక్షంగా చురకలు

బ్రెజిల్ అత్యున్నతపౌర పురస్కారం ప్రదానం



**బ్రెజిలియా, జూలై8(జర్నలిస్ట్ వార్త):** ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, దాన్ని సమర్థించేవారిని భారత్, బ్రెజిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్, చైనాలను ఉద్దేశించి పేర్కొన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో కలిసి మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈమేరకు స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి సమయంలో భారత్‌కు బ్రెజిల్ మద్దతు ప్రకటించినందుకు ఆ దేశాధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఆరోగ్యం, ఔషధాలు, అంతరిక్షం, ఆహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు అంశాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమ్మిట్ అనంతరం ప్రధాని మోదీ బ్రెజిలియా చేరుకున్నారు. అల్వొరాదా ప్యాలెస్ వద్ద 114 గుర్రాలతో పెరేడ్ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. కాగా ప్రధాని మోదీకి బ్రెజిల్ అధ్యక్షుడు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ద గ్రాండ్ కాలర్ ఆఫ్ ద నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద సదరన్ క్రాస్' ప్రదానం చేశారు.

# రాముడు పుట్టింది నేపాల్‌లోనే

2లో



శ్రీరాముడి జన్మస్థానంపై మరోసారి నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు

రాముడు పుట్టింది నేపాల్‌లోనేనని స్పష్టం చేసిన కేపీ ఓలీ

వాల్మీకి రామాయణమే ఇందుకు ఆధారమని వెల్లడి

# భద్రాద్రి ఈవోపై కబ్జాదారుల దాడి

స్పృహ కోల్పోయిన ఈవో, మరో ఉద్యోగి

ఏపీలోని పురుషోత్తపట్నంలో ఘటన

ఆలయ భూముల్ని కబ్జా చేస్తే పీడీ యాక్టు

మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

దాడిని ఖండించిన మంత్రి తుమ్మల




# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం

సీఎం రాకున్నా పర్లేదు,

మంత్రులైనా చర్చకు రావాలని కేటీఆర్ డిమాండ్

- రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమంటూ ప్రెస్ క్లబ్‌కు కేటీఆర్
- ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శ
- అసెంబ్లీలో మైక్ ఇస్తే అక్కడే మాట్లాడతామన్న కేటీఆర్




హైదరాబాద్**జూలై8(జర్నలిస్ట్ వార్త):** : తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. మిగతాది 2లో...



# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

హైదరాబాద్, **జూలై8(జర్నలిస్ట్ వార్త):** జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సభలో చర్చిద్దామంటే ప్రెస్‌క్లబ్‌లో రాద్ధాంతం

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎసకు డిపాజిట్లు గల్లంతే: భట్టి

కేటీఆర్ పిచ్చికుక్కలా ఒర్లుతున్నడు: రామ్మోహన్‌రెడ్డి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నేను స్పందించేంత స్థాయి కేటీఆర్‌ది కాదు: మహేషగౌడ్

మీ నాన్నని ప్రతిపక్ష హెూదా అడుక్కో: పొన్నం ప్రభాకర్

చెల్లెలి ఫోన్ ట్యాప్ చేసిన నీచ చరిత్ర నీది: అద్దంకి దయాకర్

రేవంత్‌ను అంటే కోసి కారం పెడతాం: కవ్వంపల్లి సత్యనారాయణ




# హైడ్రా పనితీరు అద్భుతం

## : హైదరాబాద్‌లో కర్ణాటక ఇంజినీర్ల బృందం

హైదరాబాద్ చెరువుల పునరుద్ధరణ పనుల పరిశీలన

హైడ్రా పనితీరుపై కర్ణాటక ఇంజనీర్ల బృందం ప్రశంసలు

అన్ని రాష్ట్రాలకూ హైడ్రా లాంటి వ్యవస్థ అవసరమని అభిప్రాయం

చెరువుల కబ్జాల వల్లే వరదలొస్తున్నాయని వెల్లడి

తమ రాష్ట్రంలోనూ ఏర్పాటుకు కర్ణాటక ప్రభుత్వం యోచన



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన చెరువుల పరిరక్షణ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. హైదరాబాద్‌లో 'హైడ్రా' ఆధ్వర్యంలో జరుగుతున్న చెరువుల పునరుద్ధరణ పనులను కర్ణాటకకు చెందిన ఇంజనీర్ల బృందం మంగళవారం పరిశీలించింది. మిగతాది 2లో...

# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం



(మొదటి పేజి తరువాయి)

ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిక్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చుని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# రాముడు పుట్టిందినేపాల్‌లోనే

## శ్రీరాముడి జన్మస్థానంపై మరోసారి నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు

**జూలై8(జర్నలిస్ట్ వార్త):**
నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ మరోసారి శ్రీరాముడి జన్మస్థలంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీరామచంద్రుడు భారతదేశంలోని అయోధ్యలో కాకుండా, తమ దేశమైన నేపాల్‌లోనే జన్మించారని ఆయన పునరుద్ఘాటించారు. ఖాట్మండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వాదనను వినిపించారు.తాను సొంతంగా ఈ మాటలు చెప్పడం లేదని, వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే ఈ విషయం చెబుతున్నానని కేపీ ఓలీ స్పష్టం చేశారు. రాముడు పుట్టిన నిజమైన ప్రదేశం నేపాల్‌లోనే ఉందని, ఈ నిజాన్ని ప్రచారం చేయడానికి ప్రజలు ఏమాత్రం వెనుకాడొద్దని ఆయన పిలుపునిచ్చారు.గతంలో 2020లో కూడా ఓలీ ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమ దేశంలోని చిత్వాన్ జిల్లా థోరి ప్రాంతమే అసలైన అయోధ్య అని, అక్కడే రాముడు జన్మించారని అప్పట్లో పేర్కొన్నారు. కేవలం రాముడే కాకుండా, శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని ఓలీ తాజాగా తెలిపారు. ఇతిహాసాల్లో పేర్కొన్న పలు ప్రదేశాలు ప్రస్తుతం నేపాల్‌లోని సున్‌సారి జిల్లాలో ఉన్నాయని ఆయన అన్నారు.

# సకాలంలో యూరియా సరఫరా చేయండి

(మొదటి పేజి తరువాయి)

యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

(మొదటి పేజి తరువాయి)

ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాఫ్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఎ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# సభలో చర్చిద్దామంటే ప్రెస్‌క్లబ్‌లో రాద్ధాంతం

మహబూబాబాద్, **జూలై8(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ సిద్ధించాక రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై గోదావరి, కృష్ణ జలాలపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. ఇదే విషయంపై కేసీఆర్ సభలో చర్చకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిస్తే ఆయన రారు మేము వస్తామని కేటీఆర్ చివరకు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌కు పోయి చర్చకు వచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తనతో ముఖ్యమంత్రి చర్చకు రావాలంటూ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ సవాళ్లు విసరడంపై భట్టి స్పందించారు. కృష్ణ, గోదావరి జలాలను ఇష్టం వచ్చినట్లు వాడుకోండని ఏపీ సర్కారుకు కేసీఆర్ చెప్పింది నిజం కదా? అని ప్రశ్నించారు. సంబంధిత వీడియోలను కూడాముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చూపించారని గుర్తు చేశారు. ప్రాజెక్టుల పేరుతో లక్షన్నర కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టుమని పదెకరాలకు కూడా నీరందించలేదని ఎద్దేవా చేశారు. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కేటీఆర్‌ది తాను స్పందించేంత స్థాయి కూడా కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు.ఆయన ప్రజా సమస్యలపై మాట్లాడాలంటే అసెంబ్లీ ఉందని, అసెంబ్లీలో ప్రతిపక్షాలకే ఎక్కువ సమయం ఇస్తున్నామని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలపైఅసెంబ్లీలోనే చర్చిస్తారని, కేటీఆర్‌కు చేతనైతే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కేసీఆర్‌తో లేఖ రాయించుకుని, ఆయన వద్ద నుంచి ప్రతిపక్ష నేత హోదా తీసుకుని చర్చకు రావాలని కేటీఆర్‌కు సలహా ఇచ్చారు. అసెంబ్లీలో చర్చ అయితేనే అంతా రికార్డుల్లో ఉంటుందన్నారు.

# భద్రాద్రి ఈవోపై కబ్జాదారుల దాడి

**స్పృహ కోల్పోయిన ఈవో, మరో ఉద్యోగి**
**ఏపీలోని పురుషోత్తపట్నంలో ఘటన**
**ఆలయ భూముల్ని కబ్జా చేస్తే పీడీ యాక్టు**
**మంత్రి కొండా సురేఖ హెచ్చరిక**
**దాడిని ఖండించిన మంత్రి తుమ్మల**



భద్రాచలం/ **జూలై8(జర్నలిస్ట్ వార్త):**
సీతారామచంద్రస్వామి ఆలయ భూముల ఆక్రమణ అంశం మరోసారి రణరంగాన్ని తలపించింది. ఏపీలోని ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి రామయ్య భూముల్లో అక్రమార్కులు చేస్తున్న నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, కాంట్రాక్టు ఉద్యోగి వినీల్‌తో పాటు మరికొందరు సిబ్బందిపై ఆక్రమణదారులు దాడి చేశారు. పురుషోత్తపట్నంలోని రాములోరి భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలుసుకున్న ఆలయ అధికారులు సోమవారం వెళ్లి, అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆక్రమణదారులు దాడికి యత్నించడంతో వెనుదిరిగారు. రెండోరోజు మంగళవారం ఈవో రమాదేవి సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లారు. 'నిర్మాణాలు ఆపేందుకు మీరెవరు?' అంటూ దేవస్థానం అధికారులు, సిబ్బందిని ఆక్రమణదారులు, స్థానికులు ప్రశ్నించారు. ఈ భూములు భద్రాద్రి ఆలయానివని, తమ వద్ద అన్ని పత్రాలూ ఉన్నాయని ఈవో స్పష్టం చేశారు. ఈ సమయంలో అధికారుల చేతుల్లో ఉన్న పత్రాలను ఆక్రమణదారులు లాక్కున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. 'మళ్లీ మా స్థలంలోకి ఎందుకొచ్చారు? వెళ్లిపోండి' అంటూ ఆక్రమణదారులు ఆలయ అధికారులు, సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా తోపులాటకు దారితీసింది. అదే సమయంలో కొందరు ఈవో రమాదేవిపై దాడి చేశారు. ఆమె స్పృహ కోల్పోవడంతో భద్రాచలంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనలో కాంట్రాక్టు ఉద్యోగి వినీల్ కూడా అస్వస్థతకు గురికావడంతో అతన్ని కూడా ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ తోపులాటలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్న పున్నమ్మ కూడా స్పృహ కోల్పోయింది. కాగా, అక్రమ నిర్మాణాలు అడ్డుకునేందుకు వెళ్లే సమయంలో ఎటపాక రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినా సరిగా స్పందించలేదని ఆలయ అధికార వర్గాలు తెలిపాయి. ఒక్క హెడ్ కానిస్టేబుల్‌ను పంపారని వాపోయారు. భద్రాచలం పోలీసులు కూడా ఎటపాక పోలీసులకు సమాచారం ఇచ్చారని, వారు స్పందించకపోవడంతోనే దాడి జరిగిందని అధికారులు ఆరోపిస్తున్నారు.

### కబ్జా చేస్తే పీడీ యాక్టు

భద్రాద్రి రామాలయ ఈవో రమాదేవి, సిబ్బందిపై దాడిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. ఆలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు నమోదు చేసి, జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈవోను ఫోన్‌లో పరామర్శించారు. భద్రాద్రి రామయ్య భూముల సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కోరారు. ఈవోపై దాడిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. దాడిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆస్పత్రికి వెళ్లి ఈవో రమాదేవిని పరామర్శించారు. దాడిని అర్చక, ఉద్యోగ జేఏసీ ఖండించింది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ కోరారు. కాగా, ఆలయ అధికారులు, సిబ్బందిపై ఆక్రమణదారులు దాడి చేసిన ఘటనపై రెండు రాష్ట్రాల్లోని పోలీసు నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి. దాడి ఎలా జరిగిందనేదానిపై సమాచారాన్ని సేకరిస్తున్నాయి. ఈవో రమాదేవి నుంచి కూడా వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. కాగా, ఈవోపై దాడికి సంబంధించి ఏఈవో రామకృష్ణారావు ఎటపాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎటపాక సీఐ తెలిపారు.

### ఈవోపై దాడి హేయమైన చర్య

ఈవో రమాదేవిపై దాడి చేయడం హేయమైన చర్య అని డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, మరో సంఘం నేత కె.చంద్రమోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈవో రమాదేవిపై జరిగిన దాడిని ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఖండించారు.

# హైడ్రా పనితీరు అద్భుతం

## : హైదరాబాద్‌లో కర్ణాటక ఇంజినీర్ల బృందం

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను చూసి వారు ప్రశంసల వర్షం కురిపించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా, కాలుష్యం బారిన పడి పూర్తిగా కనుమరుగైన చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తున్న తీరు అద్భుతంగా ఉందని ఇంజనీర్ల బృందం అభిప్రాయపడింది. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను కాపాడటం కత్తి మీద సాము లాంటిదని, అలాంటి క్లిష్టమైన పనిని తెలంగాణ ప్రభుత్వం సమర్థంగా నిర్వహిస్తోందని కొనియాడింది. చెరువులు, నాలాలు కబ్జాలకు గురికావడం వల్లే నగరాల్లో వరదలు ముంచెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. హైడ్రా గురించి పత్రికల్లో చదివి ప్రత్యక్షంగా చూసేందుకు ఇక్కడికి వచ్చామని బృంద సభ్యులు తెలిపారు. తమ రాష్ట్రంలో కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు హైడ్రా తరహాలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు. అన్ని రాష్ట్రాలకు ఇలాంటి వ్యవస్థ ఎంతో అవసరమని వారు స్పష్టం చేశారు. ప్రారంభంలో కేవలం చెరువుల పరిరక్షణకే పరిమితమైన హైడ్రా, ప్రస్తుతం తన పరిధిని విస్తరించుకుని సమగ్రంగా పనిచేస్తున్న విషయం తెలిసిందే.



## బిజెపి జిల్లా అధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలు

**బయ్యారం/జులై8(జర్నలిస్ట్ వార్త):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను కేకు ను కట్ చేసి కార్యకర్తలు, మండల నాయకులు, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని ఇల్లెందు నియోజకవర్గంలోని బిజెపి పార్టీని గడపగడపకు తీసుకు వెళ్లేందుకు జిల్లా అధ్యక్షుడు ఆదేశాలతో ముందుకు వెళతామని తెలిపారు .అనంతరం అన్నదానం చేశారు.ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, విశ్వేశ్వరరావు ,శ్రీనివాస్, రాంబాబు ,రామారావు,క్రాంతి,చంద్రయ్య,అడెపు జయ,మంగమ్మ, అనుసూర్య,కనకయ్య, విశ్వనాథం,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హఠావో.. బంజారా బచావో.

## -సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్.

**బయ్యారం/జులై8(జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్‌ను గద్దె దించితేనే బంజారాల బతుకులు మారతాయని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్,తెలిపారు.మంత్రివర్గంలో లంబాడాలకు స్థానం కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ, మంగళవారం కాంగ్రెస్,రేవంత్ హఠావో.. బంజారా బచావో అనే నినాదాన్ని ఇచ్చి మాట్లాడారు.బంజారా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు ఏ మాత్రం పౌరుషం ఉన్నా వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లంబాడాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని,తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఏకపక్షంగా బంజారాలు కాంగ్రెస్ పార్టీ కీ ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వం బంజారాలకు అన్యాయం చేసిన విషయాన్ని సంజీవ్ నాయక్ గుర్తు చేశారు.గోర్ బోలి ని ఐదోవ 5 షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ లగచర్ల,పోడుకు తోడు పాద యాత్ర, సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 ప్రభుత్వ అధికార జయంతి, తండాల పంచాయితీ సేవాలాల్ సేన సంఘ గొప్ప విజయాలన్నారు.60 నియోజకవర్గాలలో ఓట్ల ద్వారా గెలుపు ఓటములు ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం ఒక్క మంత్రి పదవి కూడా కపోవడం దారుణం అన్నారు.జీఓ నెంబర్ 3 స్థానంలో మారో జీఓ తెచ్చి గిరిజన



ఉద్యోగస్తులకు,నిరుద్యోగులకు న్యాయం చేయాలని సంజీవ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**రాయపర్తి/జులై8(జర్నలిస్ట్ వార్త):**దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ టిఎంసి కృష్ణమాచార్యులు,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, చిర్ర మల్లయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి,ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎండి అఫ్రోజ్, పాల్వంచ కోటేశ్వర్,ఉల్లెంగుల నర్సయ్య, మాందాటి సుదర్శన్ రెడ్డి,ఎండీ ఉస్మాన్,నరసింహమూర్తి,గుగులోత్ యాకుబ్, ఎస్.కె రఫిక్,ఎండి మహిముద్,పిరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లు తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలి




**రాయపర్తి/జులై8(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ ఏం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఓ లు తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ యస్ శేషగిరి రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి,ఆర్ఐ లు చంద్రమోహన్,సంధ్యారాణి, సర్వేయర్ వీరస్వామి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు లక్ష్యాలు ఎంచుకొని చదవాలి





**రాయపర్తి/జులై8(జర్నలిస్ట్ వార్త):**విద్యార్థులు లక్ష్యాలు ఎంచుకొని కష్ట పడి చదవాలని డీఆర్ఓ విజయ లక్ష్మీ,డిప్యూటీ డీఆర్డిఓ రేణుకా దేవి,సీనియర్ జర్నలిస్టు శివ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల లో పేరెంట్ టీచర్స్, స్ఫూర్తి లో భాగంగా విద్యార్థులకు జీవన నైపుణ్యాలు, విలువల గురుంచి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను కష్ట పడి కాకుండా ఇష్టపడి చదివే విధంగా ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ, ప్రిన్సిపల్ సరిత,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ జునైద్,నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలగవరం ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

### మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఉత్తమ సేవకులకు ఘన సన్మానం

### డాక్టర్ వెంకటేశ్వరావును సన్మానించిన ఎమ్మార్పీఎస్ యువకులు



**తల్లాడ/జూలై8(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు. సోమవారం తెలగవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సమాజానికి వివిధ సందర్భాలలో,పలు రకాలలో సేవలందించిన ఉమ్మడి రాష్ట్రాలలో మన అణగారిని ఆత్మబంధువులను ఎమ్మార్పీస్ ఆవిర్భావం సందర్భంగా సన్మానించుకోవాలన్న అన్న సూచన మేరకు గ్రామంలో దాదాపు 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘంగా వైద్య రంగంలో ఆర్ఎంపీగా విశేష సేవలు అందించి,దండోరా ఉద్యమానికి చేదోడు వాదోడుగా నిలిచినటువంటి జాతి ఆత్మీయుడు,గ్రామ ప్రజలకు సుపరిచితుడు, సౌమ్యుడు డాక్టర్ కిన్నెర వెంకటేశ్వరావును గ్రామ పెద్దలు,ఎమ్మార్పీఎస్ నాయకులు,మహిళలు, యువతీ యువకులు పూలమాలలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ యువకులు ఏపూరి రామారావు,మేడి నరేష్,తేల్లూరి నిఖిల్, గణేష్,గొల్లమందల సతీష్, జీవన్,అభి,మహేంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం ఒక్కో మొక్క నాటండి

### తల్లి పేరు తో ఓ మొక్క కార్యక్రమం లో.... బీజేపీ నేతలు

**సత్తుపల్లి/జూలై8(జర్నలిస్ట్ వార్త):**
పర్యావరణాన్ని రక్షించడం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరు తల్లి పేరు మీద ఒక్క మొక్క నాటండి అని పిలుపు తో మంగళవారం సత్తుపల్లి పట్టణం లో 9 వార్డులో మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమ నికి పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, నంబూరు రామలింగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో అమ్మ పేరుతో ప్రతి ఒక్కళ్ళు ఒక మొక్క నాటితే 150 కోట్ల మొక్కలు ఈ దేశానికి అందించిన వాళ్ళు అవుతారు. ప్రపంచం దేశాల అన్నిట్లోనూ అంటే భారతదేశం ఆకుపచ్చ వర్ణంలోకి మారి గ్రీన్ భారత్ గా వస్తుందని పర్యావరణం వృద్ధి చెందుతుందని ఆక్సిజన్ సమృద్ధిగా ఉత్పత్తి అవుతుందని తద్వారా పొల్యూషన్ తగ్గించడానికి దోహదపడుతుందని అన్నారు. కావున దయచేసి ప్రతి ఒక్కళ్ళు తమ విధిగా వారి ఇంటి వద్ద ఒక మొక్క అమ్మ పేరుతో నాటాలని పిలుపునిచ్చారు. అలాగే సత్తుపల్లి త్వరలో జరగబోయే మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎలక్షన్ల గురించి పార్టీని బలోపేతం చేసి అన్నిచోట్ల




అభ్యర్థులను నిలబెట్టాలని వారిని గెలిపించుకునే విధంగా పోరాటం ఉంటుందని ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు అన్నారు, అలాగే సత్తుపల్లి పట్టణం లో పారిశుధ్యం పడకేసిందని విపరీతమైన దోమలు ఉన్నాయని ఈ దోమల వల్ల ప్రజలకు మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, సత్తుపల్లిలో అన్ని వార్డుల్లో కూడా డ్రైనేజీ సమస్య ఇప్పటివరకు పట్టించుకున్న నాధుడే లేదని వర్షాకాలం వచ్చింది కాబట్టి ప్రతి




మున్సిపల్ వార్డులో డ్రైనేజ్ సమస్యలతో పాటు స్థానికంగా వాటర్ సమస్యలను కూడా వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేసి మరమ్మతులు చేయాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో వైద్యులని ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు,సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరిరావు, వసంతరావు, ఈడ గణేష్, మరియు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో వికలాంగులకూ రిజర్వేషన్లు..

### బిజెపికి మందకృష్ణ రిక్వెస్ట్



హైదరాబాధ్‌: **జూలై8(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకూ రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వంపై వత్తిడి తేవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును కోరారు. మంగళవారం మంద కృష్ణ మాదిగ కొంత మంది వికలాంగులతో కలిసి నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామచందర్ రావు, మంద కృష్ణ మాదిగ కొంత సేపు చర్చలు జరిపారు. అనంతరం మంద కృష్ణ మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తున్నానని అన్నారు.ఈ మేరకు రామచందర్ రావుకు 26 డిమాండ్లతో వినతి పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ ఆరు వేలు, ఇతర ఆసరా పెన్షన్లు 4,000 రూపాయలు, తీవ్ర వైకల్యం ఉన్న వారికి నెలకు పదిహేను వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐసిసి ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇంటి స్థలం కేటాయించాలని, ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పనుల నాణ్యత పాటించాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/జూలై8(జర్నలిస్ట్ వార్త):** వసతి గృహ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించి వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మఅన్నారు.మంగళవారం భూపాలపల్లి సుభాష్ కాలనీలో ఉన్న వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిని పంచాయతి రాజ్ ఈఈని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఆలస్యానికి కారణాలు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించగా మొత్తం 8 గదుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ గదులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా, వేగంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముక

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/జూలై8(జర్నలిస్ట్ వార్త):**సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముక అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి, శిక్షణా కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వే విషయంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భూ సమస్యల పరిష్కారానికి సర్వే చాలా కీలకమని వివరించారు.సర్వేలో సరిగ్గా మరియు శాస్త్రీయంగా సర్వే చేసి భూమి హద్దులు నిర్ణయించాల్సి ఉంటుందని, అందువల్ల శిక్షణా కార్యక్రమంలో సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ కొలతలు, బౌండరీలు నిర్దేశించడం, భూ వివాదాలు నివారించడంలో సమగ్రమైన సర్వే కీలకమని తెలిపారు. సర్వేలో ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహనతో శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో పటిష్టమైన సర్వే నిర్వహణకు మీరు ఆధారంగా నిలవాలన్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో ఎంపిక చేసిన 87 మంది అభ్యర్థులకు మే 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కాలం 50 పని రోజులు ఉంటుందని, శిక్షణా కాలంలో ఉదయం తరగతులు, సాయంత్రం క్షేత్రస్థాయిలో భూమి కొలతలు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ నెల 28, 29 తేదీలలో ఫీల్డ్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు గంగాధర్, గణేశ్ యాదవ్, రాములు, టెక్నికల్ సిబ్బంది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త
RNI NO: TELTEL/2023/87607



## గ్రామాలను సుందరీ కరణంగా తీర్చిదిద్దడంలో
# మహిళా సంఘాలు ముందుకు రావాలి

## ఎంపీడీవో శ్రీవాణి



**చెన్నారావుపేట/జూలై8(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు వెంకటలక్ష్మి అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో నల్ల శ్రీవాణి మండల వైద్యాధికారి డాక్టర్ సరోజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళలు, ఆర్థికంగా ,సామాజికంగా అభివృద్ధి పథంలో సంఘాల ద్వారా సంఘటితంగా ఎదుగుతున్నారని, మహిళా సంఘ సభ్యులు సమాజంలో మార్గదర్శకంగా ఉంటూనే పిల్లలను ప్రయోజకులుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దవలసిందిగా, తెలియజేశారు. స్వచ్ఛత విషయంలో, హరితహారం, పరిసరాల పరిశుభ్రత లాంటి అంశాలలో గ్రామాలను చైతన్యం చేయడంలో మహిళా సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలలో మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా, అభివృద్ధి చెందాలని, మహిళల కోసం ప్రత్యేకంగా ప్రతి మంగళవారం 52 రకాల పరీక్షలను రకరకాల స్క్రీనింగ్ లను చేస్తున్నామని, వీటిని వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు. మహిళా సంఘాల సభ్యులు సంఘ ఏజెండాలో ఆరోగ్యాన్ని గురించి ప్రతి సభ్యురాలు మాట్లాడుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. శరీరంలో చిన్న చిన్న సమస్యలే ఒక్కోసారి పెద్ద జబ్బులకు కారణం అవుతాయని, కాన్సర్ లాంటి అంశాల పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే నిజమైన సంపదగా భావించాలని, ఆరోగ్య తెలంగాణ మహిళా సంఘాల ద్వారా తొందరగా సాధించవచ్చని తెలియజేశారు. నేటి నుండి ప్రతి గ్రామంలో మహిళా శక్తి సంబరాలు జరుపుకోవాలని, ఆర్థిక అభివృద్ధిని సాధించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాల్సిందిగా సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కొల్లూరు శంకర్, ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి కార్యదర్శి మాధవి కోశాధికారి కవిత కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మాణిక్యం, మంజుల, సుజాత, శ్రీలత,వివిధ గ్రామాల ప్రతినిధులతో పాటు గ్రామ సంఘం వివో ఏ లు మొదలగున వారు పాల్గొన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది పాల్గొన్నారు.







## తాటికాయల గ్రామంలో ఘనంగా
# కడియం జన్మదిన వేడుకలు





**ధర్మసాగర్/జూలై8(జర్నలిస్ట్ వార్త)** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాస్క రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,కడియం అభిమానుల మధ్య మధ్య కేక్ కట్ చేసి, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త, మాజీ సర్పంచ్ పెసరు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కడియం శ్రీహరి నాయకత్వంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని కొనియాడారు. ఆయన ప్రజాసేవ, పరిపాలన అనుభవం ప్రతీ పల్లెకు, ప్రతీ ఇంటికి చేరుతుందన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ కుమార్, గ్రామ శాఖ సెక్రటరీ శివకృష్ణ, సీనియర్ నాయకులు కనుకటి యాదగిరి, తొట్టె సదయ్య, చెల్లోజు రాజు, పెసరు బొందయ్య, నీల రమేష్, యూత్ అధ్యక్షుడు పట్ల మహేష్, నల్ల మొగిలి, చెరుకు రమేష్, నల్ల అశోక్, పెసరు శ్రీనివాస్, పెసరు కుమార్, పట్ల యాకుబ్, బొల్లెపాక ప్రవీణ్, పట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## పేద ప్రజల జీవితాల వెలుగును నింపిన
# మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి



**తల్లాడ/జూన్8(జర్నలిస్ట్ వార్త):** పేద ప్రజల జీవితాల వెలుగును నింపిన మహనీయుడని వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మేడి సీతారాములు కుమారుడు పెద్దబ్బాయి అన్నారు. మంగళవారం తల్లాడ పట్టణ లో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మేడి సీతారాములు కుమారుడు పెద్దబ్బాయి మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల వెలుగును నింపిన మహనీయుడని వైయస్ రాజశేఖర్ రెడ్డి మార్గం ఎప్పటికీ అనుసరణీయం పేదరిక నిర్మూలనకు మందు విద్య, వైద్య ఆరోగ్యమని సుత్రికరించిన సామాజిక వైద్యుడు మరణం లేని మహనీయుడు రైతు బాంధవుడు సంక్షేమ పథకాల రూపకర్త ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజల గుండెల్లో వెలుగులు నింపిన రాజశేఖర్ రెడ్డి యొక్క సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# నారాయణగిరి వాసి వక్కల వెంకటస్వామికి డాక్టరేట్ అవార్డు






**ధర్మసాగర్/జూలై8(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లాలోని నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల వెంకటస్వామికి విశిష్ట గౌరవంగా డాక్టరేట్ అవార్డు లభించింది. గత రెండు దశాబ్దాలకు పైగా ప్రజల సమస్యలను సమర్థవంతంగా వెలికి తీసే నిబద్ధతతో జర్నలిస్టుగా, సంపాదకునిగా పనిచేస్తూ సామాజిక హితాన్ని లక్ష్యంగా చేసుకొని సేవలందిస్తున్నారు. వెంకటస్వామి అనేక సంవత్సరాలుగా తనకు అందిన సమాచారాన్ని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, అవినీతి, అక్రమాలపై స్పష్టమైన వైఖరితో శబ్దం లేని వేదనకు స్వరం లాంటి పాత్ర పోషిస్తున్నారు. ఆయన నిర్వహిస్తున్న పత్రిక, వార్తా వ్యవస్థలు నిస్వార్థంగా ప్రజల తరఫున నిలబడి ధైర్యంగా సమస్యలను వెలికి తీయడంలో ముందుండుతున్నాయి.

కేవలం జర్నలిజంతోనే కాక, "నా వివేకం" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనాథలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు తనవంతుగా సేవలందిస్తూ, తన సామర్థ్యాన్ని మానవత్వ సేవకే అంకితం చేశారు. విద్యా సామగ్రి, దుస్తులు, ఆహార సరఫరా సహా ఇతర అవసరాల విషయాల్లో సహకారం అందిస్తూ నిస్వార్థ సేవా మార్గంలో పయనిస్తున్నారు. యువతలో సామాజిక చైతన్యం కలిగించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. వారి మాటలు, ఆచరణలు ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. %జూ%ఈ సేవలను గుర్తించి, అమెరికాలోని డెలివేర్ రాష్ట్రానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు వక్కల వెంకటస్వామికి గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. చెన్నైలోని భారతీయ విద్యా భవన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చిన అతిథుల సమక్షంలో వైస్ ఛాన్సలర్ కే.వెంకటేష్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును అందించారు. వెంకటస్వామి చేసిన సేవలు గ్రామీణ ప్రాంతాలలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఒక పక్షపాత రహిత ప్రజాప్రతినిధిగా, సామాజిక సేవా పథంలో అగ్రగామిగా ఆయన చేసిన కృషికి గౌరవంగా లభించిన ఈ పురస్కారం ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభినందించారు.

## ఆభరణాల తయారీ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**పర్వతగిరి/జులై8(జర్నలిస్ట్ వార్త):** ఆభరణాల తయారీ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ వరంగల్ వారి సహకారంతో గ్రామాల మహిళలకు వారం రోజులుపాటు ఏడు రోజులు కృత్రిమ ఆభరణాలు తయారు చేయడంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని,తమ స్వంతంగా ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి ఇది ఒక మంచి మార్గమని అన్నారు. ఆభరణాల నమూనాలను ఎలా రూపొందించాలో, వివిధ పదార్థాలను ఉపయోగించి ఆభరణాలను ఎలా తయారు చేయాలో కూడా నేర్పిస్తారని అన్నారు. శిక్షణ పొందిన వారికి, తమ ఉత్పత్తులను ఎలా విక్రయించాలో కూడా సూచనలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈవో రామిరెడ్డి, ఎల్డీఎం రాజు, డీఈవో జ్ఞానేశ్వర్ జర్నలిస్టు బరిగెల శివ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారు చేయడం చట్టరీత్యా నేరం
### -కన్నాయిగూడెం ఎస్సై ఇ.వెంకటేష్.




**ఏటూరునాగారం/జులై8(జర్నలిస్ట్ వార్త):** నాటుసారా తయారు చేయడం చట్టరీత్యా నేరమని కన్నాయిగూడెం ఎస్సై ఇ.వెంకటేష్ అన్నారు. ములుగు జిల్లా డాక్టర్ ఎస్పీ శబరిష్ అదేశాల మేరకు, కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ అధ్వర్యంలో మంగళవారం బుట్టాయిగూడెం గ్రామంలో గుడుంబా నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ,
ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారు చేయడమనేది చట్ట వ్యతిరేకమైన చర్య గుడుంబా తాగడం అనేది ఆరోగ్యానికి చాలా హానికరం అని అది తయారు చేసే విధానం చట్ట నిబంధనలకు పూర్తి విరుద్ధమని అందులో ఆరోగ్యానికి హాని చేసే యూరియా, మురికి నీరు పటిక బెల్లం వాడడం వలన ఆరోగ్యానికి విపరీతమైన హాని చేస్తుందని తాగే వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు. కానీ కొంతమంది ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం పాలసీకి వ్యతిరేకంగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో రహస్యంగా ఇండ్ల వద్ద, పంట పొలాల వద్ద, అటవీ ప్రాంతంలలో కలుషిత నాటుసారా తయారు చేస్తూ విచ్చలవిడిగా చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఉన్నారనీ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని త్వరలో వారిని కూడా పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ మండల ప్రజలకు సూచించారు.

## మొబైల్ దొరికితే పోలీస్ స్టేషన్లో అప్పగించాలి
### పోగొట్టుకున్న మొబైల్స్ ను బాధితులకు అప్పగించిన ఎస్సై రేఖ అశోక్



**గణపురం/జూలై8(జర్నలిస్ట్ వార్త):** మొబైల్ దొరికితే పోలీస్ స్టేషన్లో అప్పగించాలని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. మంగళవారం గణపురం పోలీస్ స్టేషన్లో పోగొట్టుకున్న 2 మొబైల్ ఫోన్లను తిరిగి సంబంధిత బాధితులకు తిరిగి అందించారు. మైలారం గ్రామానికి చెందిన దేశిని కుమార్ వివో మొబైల్, గాంధీనగర్ గ్రామానికి చెందిన పోద్దోజు యుగేంద్రాచారి వివో మొబైల్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో తమ మొబైల్ ఫోన్లు పోయాయని దరఖాస్తు ఇవ్వగా, అట్టి మొబైల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి దేశిని కుమార్, పోద్దోజు యుగేంద్రాచారి లకి అందించడం జరిగింది, అట్టి మొబైల్ ఫోన్లు దొరక పట్టడంలో పిసి విక్రమ్ ప్రత్యేక చొరవ చూపరని తెలిపారు. ప్రజలకి ఎవరికైనా మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్ ల లో అప్పచెప్పలని, ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీ నీ ఉపయోగించి మొబైల్స్ నీ సులువుగా గుర్తించవచ్చు అని, దొరికిన మొబైల్స్ తమ వద్ద ఉంచుకోకుండా పోలీస్ స్టేషన్ లో అప్పగించి మంచి మనుసు చాటుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.

## కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయటమే లక్ష్యం
### -ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి/జూలై 8(జర్నలిస్టు వార్త):** కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం, పట్టణం, ఐకేపీ సెంటర్ లో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్ములన సంస్థ, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సత్తుపల్లి మండలం మహిళా సమఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని డ్వాక్రా రుణాలు అందించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు . డ్వాక్రా రుణాలను తీసుకున్న వారికి నచ్చిన విధంగా, మార్కెట్ అనుసారం ఒక యూనిట్ ఏర్పాటు చేసుకొని ఎవరి కాళ్ళ మీద వారు కష్టపడి నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతోషంగా ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. గ్రామాల్లో గ్రామ దీపికల కష్టం ఎంతో ఉంటుందని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో మహిళలకు అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున, స్థానిక ఎంఎల్ఏ గా అందుబాటులో వుంటూ పూర్తి సహాయసహకారాలు అందిస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్ ఓ, ఎంఇఓ,సీడీపీవో, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఆర్ ఐ, ఏపీఎం, సీసీ, గ్రామదీపికలు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**తల్లాడ/జులై8(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మల్లారం గ్రామాలలో అమ్మ పేరుమీద ఒక మొక్క నాటాలని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు బీజేపీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటడం జరిగింది, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పూల మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శులు రాయల రమేష్ పెరిక కిరణ్ ఉపాధ్యక్షుడు గొల్లమందల నరేష్ మండల నాయకులు సంగీతం సాయిచంద్ చౌడ నాగేశ్వరరావు చల్లా నరేష్ కటిక నరసింహారావు కాలసాని పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన




**తల్లాడ/జులై8(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల పరిధిలో అన్నారు గూడెం గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్తుపల్లి వి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించినారు. దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువగాను, పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు అన్ని రకాల పంటలకు నానో యూరియా స్ప్రే చేసుకోవచ్చని తెలియజేశారు.పంట విత్తిన నెలరోజుల తరువాత నుండి పంట కాలంలో 20,40 రోజుల తరువాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ఏఈవో హసీనా ఇఫ్కో డీలర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన డీఈవో



**పర్వతగిరి/జూలై8(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ను వరంగల్ డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ మంగళవారం సందర్శించారు. పాఠశాలలోని పలు రికార్డులను, మౌలిక వసతులను పరిశీలించారు. ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థునిలతో మాట్లాడారు. సబ్జెక్టులకు సంబంధించి పలు ప్రశ్నలను విద్యార్థులను అడిగారు. పాఠశాలలో అందించబడుతున్న వసతులకు సంబంధించిన పలు విషయాలను విద్యార్థులను అడిగారు. పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయునిలకు సూచనలు ఇస్తూ ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పాక రమేష్ బాబు , కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా సీ ఆర్ పి భుక్య శ్రీనివాస్, సి సి ఓ గారె జయరాజ్ డి ఈ ఓ వెంట పాల్గొన్నారు.

# విద్యతో పాటు నైతిక విలువలు ఎంతో ముఖ్యం

## ఐ వో బి మేనేజర్ ఆంజనేయులు




**పర్వతగిరి/జూలై8(జర్నలిస్ట్ వార్త):** విద్యతో పాటు నైతిక విలువలు ఎంతో ముఖ్య మని ఐ వో బి మేనేజర్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఉన్నత పాఠశాల కొంకపాక, ప్రధానోపాధ్యాయులు భిక్షపతి అధ్యక్షతన జరిగిన స్ఫూర్తి కార్యక్రమం, తల్లిదండ్రుల-ఉపాధ్యాయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఐ వో బి మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థుల్లో విద్యా సంబంధ విషయాలతో పాటు నైతిక విలువల ఆవశ్యకత ఎంతో ఉందని పిల్లల్లో ఈ విలువలు పెంపొందించడం వల్ల మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని, ఈ విలువలు పిల్లలు పాఠశాలతో పాటు తల్లి తండ్రులు మరియు సమాజం నుంచి నేర్చుకోవాలని మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ వో బి ఫైనాన్షియల్ మరియు లిటరసీ కౌన్సిలర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థిలకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

## మండలం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ రాజ్



**పర్వతగిరి/జూలై8(జర్నలిస్ట్ వార్త):**విద్యార్థిలకు వ్యక్తిగత పరిశుభ్రత అవసమనిమండలం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ రాజ్ అన్నారు.మండలంలోని పిఎంశ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో నేడు ప్రిన్సిపల్ పి అపర్ణ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతగిరి మండలం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ రాజ్, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని మరియు పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని ,ఈ కాలంలో ఫాస్ట్ ఫుడ్స్ తీసుకోకూడదని, ఆహారంలో ఫ్రూట్స్ వెజిటబుల్స్ కచ్చితంగా చేర్చుకోవాలని విద్యార్థినులకు తెలియజేశారు. యాంటీ డయేరియా కాంపెయిన్ను నిర్వహిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులకు హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి ఏ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వసంత రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం వైఎస్సార్

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం/జూలై8(జర్నలిస్ట్ వార్త):**
ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం మాజీ ముఖ్య మంత్రివైఎస్సార్ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మంగళవారం దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు రాష్ట్రాన్ని సంక్షేమ యుగం వైపు తీసుకెళ్లిన మహానేత వైయస్సార్ అని ఎమ్మెల్యే అన్నారు. రైతు బంధువుగా, ప్రజల ఆశయ నాయకుడిగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ, వారి అడుగుజాడల్లో రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**గణపురం పీఏసీఎస్ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే..**

భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) కార్యాలయ ఆవరణలో చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, మొక్కలను నాటి, నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విరివిరిగా మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతేకాకుండా, విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు.

**ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..**



గణపురం మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం నమ్ముతోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదేవిధంగా, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేశామని గుర్తుచేశారు. వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి స్టాల్స్ ఏర్పాటు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కల్లూరు/జులై8(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు
మంగళవారం మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామ పంచాయతీ ల నాయకులు, కార్యకర్తల తో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆదేశాల మేరకుప్రతి జిల్లాలో నియోజకవర్గంలో మండల కేంద్రాలలో ఉన్న యకులతో సమావేశం చేశారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో స్థానిక ఎన్నిక ల లో పార్టీ బలోపేతానికి చైతన్య యాత్ర లో బాగంగా పురపాలక పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోబి ఆర్ యస్ ప్రభుత్వం లో ఎ పథకాలు పేదలకు లబ్ధి చేకూరె విధంగా ఉన్నాయి. అని ఆమె ప్రశ్నించారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చాన మాట ప్రకారం ఇందరమ్మ ఇల్లు ప్రతి




గ్రామ లో కనీసం ఒక ఇల్లు అయిన ఇచ్చాక స్థానిక ఎన్నిక లకు వెళతా అన్నట్టు ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీ కీ సుమారుగా పది ఇల్లు ఇచ్చాము. రైతు భరోసా ఇచ్చాము, రైతు ఋణ మాపి చేసాము, ఉచిత కరెంట్, మహిళలకు ఫ్రీ బస్సు, గ్యాస్ సబ్సిడీ, ప్రభుత్వం హాస్పిటల్,ఇంటి గ్రేట్ స్కూల్ నిర్మాణం, త్వరలో డిగ్రీ, ఐటి ఐ కాలేజ్ మండలానికి మంజూరు చేయించి నిర్మాణం కార్యక్రమం చెప్పడతాం అని ఆమె తెలిపారు.మూతపడిన పాఠశాల లను తిరిగి ఓపెన్ చేపించాము.కల్లూరు మున్సిపాలిటీ గా చేసాము ముగ్గురు మంత్రుల సహకారం తో నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నాము అని తెలిపారు.స్థానిక ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడిన అభ్యర్థులను గెలుపు కొరకు పని చెయ్యాలి అని తెలిపారు.

**పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ**

ప్రభుత్వం పైన బి ఆర్ యస్ చౌకబార్ మాట్లాడుతున్నాయని, రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి దింపిందని ఇప్పుడు కె టి ఆర్ అవాక్కు లు చావక్కులు మాట్లాడుతున్నారు అని ఏద్దేవా చేసారు. స్థానిక సంస్థ ల ఎన్నికలలో మండల, గ్రామ, ఇందరమ్మ ఇళ్ల కమిటీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపు కు కృషి చెయ్యాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పోట్రు అర్జున్ రావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,కొండపల్లి శ్రీమన్నారాయణ, బాగం ప్రభాకర్ చౌదరి,చెన్నూరు కే.వి.ర్, ఆళ్లకుంట నరసింహారావు, పెద్దబోయిన శ్రీనివాసరావు,లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యం బాబు, కీసర మోహన్ రెడ్డి బత్తుల రాము, హనీమి రెడ్డి, సురేష్,దేవర పల్లి వెంకటేశ్వర రావు,జిల్లెల్ల కృష్ణా రెడ్డి, లింగనబోయిన పుల్లారావు, శివకుమార్ నాయక్, మట్టా రామకృష్ణ,మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడమాసంలో గోరింటాకు పండగ

## గోరింటాకు పండగను జరుపుకుంటున్న మహిళలు









**గణపురం/జులై8(జర్నలిస్ట్ వార్త):** శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం ఆషాడ శుక్ల త్రయోదశి. సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా మహిళలందరూ ఆషాడ మాసంలో గోరింటాకును పెట్టుకోవడం ఒక సాంప్రదాయంగా భావించి మహిళలు అందరూ కలిసి రామాలయం ఆవరణంలో గోరింటాకు పండగను జరుపుకున్నారు.

**గోరింటాకు ఆషాడ మాసంలోనే ఎందుకు పెట్టుకోవాలి**

పూర్వము పార్వతీదేవి ఒకరోజు చేతులకి గోరింటాకు పెట్టుకుంటుండగా గోరింటాకు చెట్టు పార్వతి దేవిని ఈ విధముగా కోరింది ప్రజలందరూ గోరింటాకు చెట్టును గుర్తించాలి అని కోరింది అందుకు పార్వతీదేవి ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకోవటం వల్ల మహిళలకు సౌభాగ్యాన్ని ఆరోగ్యాన్ని సౌందర్యాన్ని పొందవచ్చు అని పార్వతి దేవి చెప్పింది.

అందువల్ల మహిళల ందరూ ఆషాడ మాసంలో గోరింటాకు పండగను ఒక సాంప్రదాయంగా భావించి జరుపుకుంటారు. మహిళలు మాట్లాడుతూ. గోరింటాకు పండగను ప్రతి సంవత్సరం రామాలయంలో వైభవంగా జరుపుకుంటాము. గోరింటాకు పెట్టుకోవడం వల్ల గోరింటాకులో ఉన్నటువంటి ఔషధ గుణాలు శరీరానికి చలవ చేస్తాయి ఒత్తిడిని తగ్గిస్తుంది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది అదేవిధంగా గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీలు సౌభాగ్యంగా భావిస్తారు వివాహమైన స్త్రీలకు వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది అని భావిస్తాము అందుకొరకు ప్రతి ఆషాడ మాసంలో గోరింటాకు పండగను ఎంతో సాంప్రదాయంగా జరుపుకుంటాము.ప్రతి ఆషాడ మాసంలో మహిళలు గోరింటా కు పండగను జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

# అధికారుల సమక్షంలో యూరియా పంపిణీ

**పర్వతగిరి/జూలై 8(జర్నలిస్ట్ వార్త):** యూరియా కొరతతో పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో రైతులు ఇబ్బందులు పడుతుండడంతో మంగళవారం అధికారులు దగ్గరుండి యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 22 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మరో నలబై మెట్రిక్ టన్నుల యూరియాకు ఇండెంట్ పెట్టినట్లు తెలిపారు. రైతులందరికీ యూరియా అందిస్తామని అన్నారు.



# ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు -మొక్కలు నాటిన అధికారులు డిఆర్ డి ఎ పిడి శ్రీనివాసు**







**ధర్మసాగర్/జూలై8(జర్నలిస్ట్ వార్త):?** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళల సద్వినిి చేసుకోవాలని హనుమకొండ జిల్లా డిఆర్ డి ఎ పిడి శ్రీనివాసు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గల మహిళా సంఘ కార్యాలయంలో ఐకెపి ఎపిఎం అనిత ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసు పాల్గొని మాట్లాడుతూ.. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు వినియోగించుకొని తమ కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. అనంతరం ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీపీఎం దయాకర్ ఏపీఎం కోటేశ్వర్, ఎంపీడీవో అనిల్ కుమార్, మహిళ అధ్యక్షురాలు పవిత్ర, కార్యదర్శి చంద్రకళ, కోశాధికారి అరుణ, శ్రీనిధి ఆర్ఎం రమేష్, సీసీలు కవిత, దానయ్య, చంపతయ్య మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యురాలు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు ఓటర్ జాబితా శిక్షణ

**ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రాముఖ్యమైన శిక్షణా తరగతులు**



**ధర్మసాగర్/జూలై8(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బూత్ స్థాయి అధికారులకు బి ఎల్ ఓ ఎస్ లకు ఒకరోజు శిక్షణా మంగళవారం ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ డి.యస్. వెంకన్న హాజరై, శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. నాయబ్ తహసీల్దార్ సంతోష్ , మండల గిర్దావర్లు స్పందన, అనిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్స్ బండ రమేష్ , రాజేందర్ లు బూత్ స్థాయి అధికారులకు ఓటర్ జాబితా నవీకరణ, నమోదులో జాగ్రత్తలు, తప్పుడు నమోదుల తొలగింపు, ఓటర్ల వివరాలు నమోదు విధానం వంటి అంశాలపై సవివరంగా శిక్షణ ఇచ్చారు. అనంతరం బి ఎల్ ఓ ల కోసం ఒక ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు ధర్మసాగర్ మండల పరిధిలోని అన్ని బూత్ లెవెల్ అధికారులు ఈ శిక్షణా తరగతుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో సమర్థతతో పనిచేయడానికి ఈ శిక్షణ బి ఎల్ వో లకు ఉపయోగపడనుందని అన్నారు.

# పేద విద్యార్థులకు చేయూత అందించాలి



**సత్తుపల్లి/జూలై8(జర్నలిస్ట్ వార్త):** పేద విద్యార్థులకు చేయూత అందించాలి అని సత్తుపల్లి పట్టణం కు చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ సుధారాణి అన్నారు. మంగళవారంగంగారాం లోని ప్రాథమిక పాఠశాల, పాకలగూడెం మండల పరిషత్ పాఠశాల లో 60మంది విద్యార్థులకు ప్లేట్స్,గ్లాసులు పంపిణీ చేశారు. రెండు పాఠశాలల లోనూ మొక్కలు నాటి వాటి అవశ్యకత ను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు. మారుమూల గ్రామాల్లోని పేద విద్యార్థుల చదువు కొరకు మరికొంతమంది దాతలు ముందుకు వస్తె బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ అందజేత




**ధర్మసాగర్/జులై 8(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రైమరీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఫ్రెండ్స్ బీయింగ్ హెల్పింగ్ హాండ్స్ టీం (ఎఫ్ బి హెచ్ హెచ్ ఎస్) ఎన్ జి ఓ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ స్లాటేస్ క్యాంపస్ బాక్స్ స్లేట్స్ పెన్సిల్స్ 40 మంది విద్యార్థులకు మొత్తం 20 వేల విలువగల వస్తువులను పిల్లలకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఫ్రెండ్స్ బీయింగ్ హెల్పింగ్ హాండ్స్ టీం, ఎన్నారై స్పాన్సర్ శ్వేత శ్రావణ్ లకు మా పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శోభనమేని చంద్ర శేఖర్, మహేందర్ బోగి, మొహహమ్మద్ హాఫీజ్, మారుపాక దేవేందర్, విజయ్ జోడు, హరీష్ బండి, రఫీ షైక్ లు పాల్గొన్నారు. దాతలు అక్కినేపల్లి శ్వేత శ్రావణ్ ఎన్నారై

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ ఎస్ పార్టీ కి డిపాజిట్లు దక్కవు..

**అన్ని వర్గాలను ఆదుకోవడమే..ప్రజాపాలన -డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**












**మహబూబాబాద్ బ్యూరో/జులై8(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ ఎస్ పార్టీ కి డిపాజిట్లు దక్కవని అన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా సోమల తండా లో,కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ కు డిపాజిట్ దక్కదు ,కృష్ణ ,గోదావరి నీళ్లపై శాసనసభలో చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది .. కెసిఆర్ చర్చకు రావాలి రాష్ట్రం ఏమైనా పరవాలేదు కృష్ణ, గోదావరి నీళ్లు వాడుకోండని ఆంధ్రప్రదేశ్లో నాడు సీఎం గా ఉన్న కేసీఆర్ ప్రకటించారా ?లేదా?ఈనెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ.వడ్డీ లేని రుణాలతో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు.

గత ప్రభుత్వం కన్నా రెండు వేల మెగావాట్లు అత్యధికంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. రెప్పపాటు అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుంది.

రైతుల సంక్షేమం కోసం ఒక్క సంవత్సరంలోనే 70 వేల కోట్లు ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసింది

లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం కట్టి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు. వాస్తవాలు బయటికి వస్తున్నాయని టిఆర్ఎస్ నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారు

10 సంవత్సరాల్లో లక్ష నుంచి రెండు లక్షల కోట్ల వరకు ఖర్చుపెట్టి పట్టుమని పది ఎకరాలకు నీళ్లు ఇవ్వని వారు కాళేశ్వరం వాస్తవాలు బయటికి వస్తున్నాయని వాటిని కప్పిపుచ్చుకునేందుకు టిఆర్ఎస్ నేతలు అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు వారు తప్పుడు మాటలు బంద్ చేయాలి మొన్న పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ దక్కదని సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం ఇంటింటికి చేర వేసుకుంటూ ముందుకు పోతుందని, టిఆర్ఎస్ నేతలు అనవసరంగా ఎక్కువగా ఊహించుకొని సీఎం రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలవద్దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మహబూబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం సోమల తండాలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు.

సీఎం రేవంత్ రెడ్డి గురించి ఏది పడితే అది మాట్లాడుతున్నారు ఆయనకు బేసిన్ ల గురించి తెలియదని టిఆర్ఎస్ నేతలు ఇష్టా రీతిగా మాట్లాడుతున్నారు ఆయనకు బేసిన్ల గురించి తెలియకపోతే కృష్ణ, గోదావరి బేసిన్ నీళ్లను ఈ రాష్ట్ర అవసరాల కోసమే వాడాలని ప్రజాభవన్ లో మొన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అందరికీ వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నీళ్ల విషయంలో ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆధారాలతో సహా చూపించారని డిప్యూటీ సీఎం తెలిపారు. బేసిన్లు లేవు, దేశజాలు లేవు రాష్ట్రంలో ఏమైనా పర్వాలేదు కృష్ణా గోదావరి నీళ్లు వాడుకోండని పెద్దమనిషి కేసిఆర్ ఆంధ్రప్రదేశ్లో ప్రకటన చేసిన విషయాన్ని వీడియోలతో సహా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాభవన్ లో చూపించారని తెలిపారు. కృష్ణా, గోదావరికి బేసిన్ ప్రాజెక్టుల్లో నీళ్ల గురించి లెక్కలతో సహా చర్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో చర్చించడానికి సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే చెప్పారు, అదే విషయాన్ని మరోసారి చెబుతున్నాను కృష్ణ, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది పెద్ద మనిషి కేసీఆర్ చర్చకు రావాలని మరోసారి సవాల్ విసురుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

లక్ష కోట్ల పైబడి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఖర్చు పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తే వాస్తవాలను టిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోవడం లేదు, నిజంగా వారికి రాష్ట్ర ప్రజల పట్ల బాధ్యత నిబద్ధత ఉంటే శాసనసభకు రండి లెక్కలు తీసుకొని రండి చర్చిద్దాం, ఎవరిది నిజమో, ఎవరిది అబద్దమో అని సీఎం రేవంత్ రెడ్డి పెద్దమనిషి కేసిఆర్ కు సవాల్ విసిరితే.. కెసిఆర్ సవాల్ స్వీకరించకుండా ఇంకొక ఆయన బయలుదేరారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పింది ఏమిటి? వీరికి అర్థమవుతుందా? ప్రెస్ క్లబ్ కు వచ్చి సవాల్ అంటే ఎట్లా? సీఎం రేవంత్ రెడ్డి సవాల్ స్వీకరించాలని ఆలోచన ఉంటే శాసనసభకు రావాలి రాష్ట్ర ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంది, టిఆర్ఎస్ నాయకత్వం మొత్తానికి తాను సవాల్ విసురుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

కరెంటు కోతలు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని నోరు ఉంది కదా అని బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు, మీ పాలనా కాలంలో ఉన్న కరెంటు డిమాండ్ ఎంత, ప్రస్తుత కరెంటు డిమాండ్ ఎంత చర్చకు సిద్ధమా అని డిప్యూటీ సీఎం సవాల్ విసిరారు.

గత ప్రభుత్వ కాలంలో 17,162 మెగావాట్ల పిక్ డిమాండ్ ఉండగా ఈ సంవత్సరం మార్చిలో అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చిందని వివరించారు. 2000 మెగావాట్లు అదనపు డిమాండ్ వచ్చినప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం, రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తు సేవలు అందుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

రైతాంగ సోదరుల కలలు నిజం చేయడానికి ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల్లోనే ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసింది, రుతుపవనాలు మొదలుకాగానే తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జవచేసి ప్రజా ప్రభుత్వం నిబద్ధతను చాటుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో నాలుగు దఫాలుగా 25,000 చొప్పున టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తే అవి వడ్డీకే సరిపోలేదని డిప్యూటీ సీఎం అన్నారు.

రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 12,500 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం కింద ఈ రాష్ట్రంలో 50 యొక్క లక్షల మంది పేదలు ప్రయోజనం పొందుతున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.

గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేందుకు అటవీ హక్కుల చట్టం కింద పంపిణీ చేసిన భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నల్లమల డిక్లరేషన్ పేరుతో ప్రారంభించారని డిప్యూటీ సీఎం తెలిపారు.

పోడు రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు స్ప్రింక్లర్లు, డ్రిప్పు, అవకాడో, వెదురు వంటి మొక్కలు మొత్తం ఉచితంగా అందించేందుకు 12,600 కోట్ల రూపాయలు కేటాయించినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

మహిళలను గౌరవించుకోవడం మన సంస్కారం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా మహిళలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయించి మొదటి సంవత్సరంలో 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం అన్నారు.

ఈనెల 12 నుంచి 18 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వడ్డీ లేని రుణాలు పెద్ద ఎత్తున పంపిణీ చేయబోతున్నాం మహిళలందరినీ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రజా ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు.

పేద విద్యార్థులు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో కూడిన విద్యను అప్పగించడానికి ఒక్కో పాఠశాలకు 200 కోట్లు కేటాయించి 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

భూమిలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు కూలీల ఖాతాలో జమ చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.

రైతులు పండించిన సన్నధాన్యానికి 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లిస్తున్నాం, రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపు సే ట్లకు రెప్పపాటు అంతరాయం లేకుండా ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం, రైతులందరికీ ఇన్సూరెన్స్ చేస్తున్నాం ఈ సంక్షేమ పథకాలు చేయడం పొరపాటా? అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు.